క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ


లబ్ధిదారురాలికి చెక్కు అందజేస్తున్న ఆమంచి కృష్ణమోహన్

పర్చూరు (చినగంజాం): ఇంకొల్లు మండలం కొణికి గ్రామానికి చెందిన గుది శ్రీదేవికి రూ 3.5 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అందజేశారు. శుక్రవారం పర్చూరు పార్టీ కార్యాలయంలో చెక్కు అందజేశారు. శ్రీదేవి ఇటీవల హైద్రాబాద్‌లో కిడ్నీ ఆపరేషన్ చేయించుకుంది. తర్వాత సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా ఆమెకు నగదు మంజూరు కావడంతో ఆమంచి లబ్ధిదారురాలికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆదెయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు పరిశీలన


నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అమ్మిరెడ్డి

యద్దనపూడి: మండలంలోని జాగర్లమూడి ఎస్సీ కాలనీలో ఎంపీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను వైఎస్సార్ సీపీ బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో ఎస్సీ కాలనీలోని ప్రజల అభ్యర్థన మేరకు సీసీ రోడ్ల నిర్మాణానికి ఎంపీ నందిగం సురేష్ రూ.12 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో 200 మీటర్ల సీసీరోడ్ల నిర్మాణాన్ని చేపట్టినట్టు తెలిపారు. అందుకు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ పంపిణీ



స్కాలర్‌షిప్‌లు అందిస్తున్న మేనేజర్

చీరాల అర్బన్: చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కెనరా బ్యాంకు సౌజన్యంతో స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామని కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ ఉమా రాఘవేంద్రరావు అన్నారు. చీరాలలోని కస్తూరి బా గాంధీ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం ప్రతిభ చూపిన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం కృష్ణమోహన్, ఉదయసాయిలక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడికి పరామర్శ


రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఆమంచి

పర్చూరు (చినగంజాం): వైఎస్సార్ సీపీ నాయకులు కంచనపల్లి రమేష్, అతని కుటుంబ సభ్యులను వైఎస్సార్ సీపీ నియోజక వర్గ ఇన్‌చార్జ్, మాజీ శాసన సభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ శుక్రవారం కలిసి పరామర్శించారు. ఇటీవల రమేష్ తండ్రి నాగేశ్వరరావు మృతి చెందడంతో ఆయన ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సామనుభూతి తెలియజేశారు. ఆమంచి వెంట స్థానిక నాయకులు లంక శివ, మల్లా శ్రీనివాసరావు, ఆకుల హేమంత్,గాదె సురేష్, ఒగ్గిశెట్టి ప్రసాద్, షేక్ కాలేష, రావూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి


చినగంజాంలో నాగుల పుట్టవద్ద పూజలు నిర్వహిస్తున్న మహిళలు


భావనారుషి దేవాలయంలోని పుట్ట వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

● ఆలయాలకు పోటెత్తిన భక్తులు

మేదరమెట్ల/బల్లికురవ: కార్తీక మాసంలో దీపావళి పండగ తర్వాత వచ్చే చతుర్థి తిథిని నాగుల చవితిగా భావించి నాగులకు పూజ చేస్తారు. ప్రజలు నాగుల చవితి పండగ నియోజకవర్గ వ్యాప్తంగా జరుపుకున్నారు. పుట్టలో పాలు పోసి నాగేంద్రుడిని స్మరించుకున్నారు. ఈసందర్భంగా సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. నాగుల చవితి పండుగను కొరిశపాడు మండలంలోని భక్తులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారిజాము నుంచి లేచి తలస్నానాలు చేసుకొని వడపప్పు, చద్ది, పాలు తీసుకొని పుట్టల వద్దకు చేరుకొని పుట్టలో పాలు పోసి మొక్కు తీర్చుకున్నారు. మండలంలోని పమిడిపాడు పంచాయతీ పరిధి కృష్ణంరాజువారిపాలెం గ్రామంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

వేటపాలెం/చీరాల అర్బన్: స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని నాగేంద్రస్వామి పుట్టవద్ద, రాధాకృష్ణాపురంలోని, కనక నాగవరపమ్మ దేవస్థానం, బైపాస్ రోడ్డు పక్కన, బొచ్చులవారిపాలెం రోడ్డు పక్కన గల పుట్టల్లో మహిళలు పాలుపోసి పూజలు చేశారు. ఉసిరి చెట్టు కింద కార్తీక దీపారాధనలు చేసి ప్రసాదాలు పంచి పెట్టారు.

చీరాల అర్బన్: నాగుల చవితి పర్వదినం సందర్భంగా చీరాల దండుబాటులోని పుట్టవద్ద భక్తులు ఉదయం నుంచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టలో పాలుపోసేందుకు భక్తులు వచ్చారు. అలానే పేరాల శివాలయంలోని నాగేంద్రస్వామికి పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు. అలానే బ్రహ్మంగారి చెట్టు వద్ద గల భావనారుషి దేవాలయంలోని పుట్ట వద్ద, మండలంలోని సావరపాలెం వద్ద గల పుట్టలలో భక్తులు పాలు పోశారు.

కిటకిటలాడిన ఆలయ ప్రాంగణాలు..

చినగంజాం/కారంచేడు/మార్టూరు/యద్దనపూడి: నాగుల చవితి వేడుకలను చినగంజాం మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పండుగను పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు, సుబ్రహ్మణ్యస్వామి ఆలయాలు, నాగుల పుట్టలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని చినగంజాం, కడవకుదురు, పెదగంజాం, గొనసపూడి, సంతరావూరు గ్రామాల్లో నాగుల పుట్టల వద్ద భక్తులు పుట్టలో పాలు పోసేందుకు పోటీ పడ్డారు. చినగంజాం చిదంబరేశ్వరస్వామి ఆలయం, బాలకోటేశ్వర స్వామి ఆలయం, రామకోటేశ్వరస్వామి ఆలయంలోని భక్తులు క్షీరాభిషేకాలు చేశారు.

➤ నాగుల చవితి సందర్భంగా పర్చూరు మండలంలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉప్పుటూరులో స్వయంభుగా వెలసిన నాగేంద్రస్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కాల్వ సత్యనారాయణ తెలిపారు.



కృష్ణంరాజువారిపాలెంలో పుట్టవద్ద పూజలు చేస్తున్న భక్తులు


వేటపాలెం రైల్వేస్టేషన్ రోడ్డులో పుట్టలో పాలు పోస్తున్న మహిళలు


ఉప్పుటూరులో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలి

● అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

చీరాల అర్బన్: నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో చీరాల నియోజకవర్గంలోని విద్యుత్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖాధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే సమస్యలు పరిష్కరించాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పట్టణంలోని 31వ వార్డులో ఆ ప్రాంత అవసరాల మేరకు ఆరు విద్యుత్ స్తంభాలను త్వరగా ఏర్పాటు చేయాలని అన్నారు. శృంగారపేట, పాపాయిపాలెం, కీర్తివారిపాలెం రోడ్డులో ఈపూరుపాలెం ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు వేయాలని అన్నారు. చీరాలనగర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని, ఇటీవల పిల్లలకు ప్రమాదం జరిగిందని ఓ మహిళ ఫోన్‌లో సమస్యను వివరించగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. 13వ వార్డులో ఏడాది కాలంగా చెప్తున్నా కరెంటు స్తంభాలు వేయడంలేదని మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చీరాల, వేటపాలెం మండల ఎంపీడీవో నేతాజీ, విద్యుత్‌శాఖ ఈఈ కే థామస్ జాన్, ఏడీఈలు టి.శ్రీనివాసులు, ఎ.శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ శేషయ్య, మున్సిపల్ డీఈ ఐసయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సతీష్‌చందర్ ఏఈలు రామ్‌కుమార్, కాలేషాబాబు, విద్యుత్ ఏఈలు బ్రహ్మం, భాస్కరరావు, శ్యాంసుందర్, మున్సిపల్ ఏఈలు కట్టా రవి, శైలజ, అలానే వైఎస్సార్ సీపీ పట్టణ-2 అధ్యక్షులు గుంటూరు మాధవరావు, చీరాల మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షుడు బి.సుబ్బారావు, జిల్లా వ్యవసాయ సలహామండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు ఎస్.అనిల్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు చీమకుర్తి బాలకృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ బోయిన కేశవులు, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ విజయం ఖాయం

● ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్'

చీరాల: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం చీరాల మున్సిపాలిటీ క్లస్టర్-1 పరిధిలో ఉజిలిపేట సచివాలయం పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వైఎస్సార్ సీపీ పట్టణ-1 అధ్యక్షులు కోండ్రు బాబ్జి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందాలంటే సీఎంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ రావాలన్నారు. కార్యక్రమంలో ఇప్పటి వరకు సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను డిస్‌ప్లే బోర్డులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిఖా సురేష్, 30వ వార్డు కౌన్సిలర్ కంపా అరుణ్, చిలుకోటి శ్రీనివాసరావు, తలకాయల సుధీర్, మామిడాల సుబ్బారావు, కట్టా రాము, కొమ్మూరి రాజేష్, రాజు, బట్టు పోతురాజు, వలంటీర్లు పాల్గొన్నారు. చీరాల రూరల్ మండలం గవినివారిపాలెం-1 సచివాలయం పరిధిలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చీరాల రూరల్ మండల అధ్యక్షుడు ఆసాది అంకాలరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి బుర్ల సాంబశివరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి, వ్యవసాయ పరపతి సంఘ చైర్మన్ బీకేశవులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎస్ రాజ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, బుర్ల మురళి, గవిని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంతరావూరులో..

చినగంజాం: మండలంలోని సంతరావూరు గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండల పార్టీ కన్వీనర్ మున్నం నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సంతరావూరు సచివాలయంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో బాగంగా మంజూరు అయిన నిధులు గురించి పొందిన లబ్ధి గురించిన వివరాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కే శివరామరెడ్డి, కేవీ సుబ్బారావుచౌదరి, సర్పంచ్ మార్పు గ్రేసమ్మ, ఎంపీటీసీ సభ్యులు మింటా తులశమ్మ, ఆమంచి వెంకట సుబ్బారావు, కొండూరి గోవింద్, ఎం రామకృష్ణ, సుబ్బారెడ్డి, ఈటీపీఆర్టీ వేణు, ఎస్సీసెల్ కన్వీనర్ పాదర్తి ప్రకాష్, నాయకులు శ్రీ రామకృష్ణ పాల్గొన్నారు.


గవినివారిపాలెంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు


సంతరావూరు సచివాలయంలో పథకాల జాబితాను ఆవిష్కరిస్తున్న నాయకులు

గ్రంథాలయాలు భవిష్యత్‌కు దిక్సూచిలు


చీరాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు


బల్లికురవలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తెలుగు పండిట్


చినగంజాంలో కవితలు వినిపిస్తున్న ఉపాధ్యాయుడు

● గ్రంథాలయ వారోత్సవాల్లో కవి సమ్మేళనం
● ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

చినగంజాం/కారంచేడు/మార్టూరు/యద్దనపూడి: గ్రంథాలయాలు భవిష్యత్‌కు దిక్సూచిలాంటివని పలువురు వక్తలు పేర్కొన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం చినగంజాం శాఖ గ్రంథాలయంలో కవి సమ్మేళనం నిర్వహించారు. లైబ్రేరియన్ అళహరి మోహన లక్ష్మీ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో రాజుబంగారుపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు విశ్వేశ్వరశర్మ, శాంతినగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటేష్‌లు పాల్గొని కవితలు వినిపించారు. కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, మండల శాఖ అధ్యక్షుడు ఎస్ నరసింహారావు, గ్రామపెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

➤ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పర్చూరులో స్థానిక బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అశ్విని, లైబ్రేరియన్ జీ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

➤ కారంచేడు శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ నాగయ్య ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గుత్తా శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

➤ మార్టూరు ఎంఎస్ఎన్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో కవిసమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రముఖ కవులు, రచయితలు వారి రచనల విశిష్టత, సందేశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ పీ జానకి రామారావు, తెలుగు ఉపాధ్యాయుడు కే శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి, రమాదుర్గ, కామేశ్వరమ్మ, జీ నిర్మల, శేషగిరి, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన గనులు..

బల్లికురవ: ప్రతి రోజు గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలు, దిన, వార పత్రికలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని బల్లికురవ ఉన్నత పాఠశాల తెలుగు పండిట్ శ్రీకాంత్ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కవి సమ్మేళనం, రచయిత సందేశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ ఏ రమేష్‌బాబు పాల్గొని మాట్లాడారు.

వెల్లివిరిసిన సృజనాత్మకత..

చీరాల అర్బన్: విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని చీరాలశాఖ గ్రంథాలయ లైబ్రేరియన్ డీ ధనమ్మ అన్నారు. విద్యార్థులకు 'ప్రకృతి' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కవి సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. లైబ్రరీని ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో రిటైర్డు ప్రిన్సిపాల్ ఎ.నాగవీరభద్రాచారి, ఉపాధ్యాయురాలు రాణెమ్మ, సజ్జా వెంకటేశ్వర్లు, గాదె హరిహరరావు, చుండూరి కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పర్చూరులో వ్యాసరచన పోటీలో పాల్గొన్న చిన్నారులు


కారంచేడు గ్రంథాలయ వారోత్సవాల్లో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


మార్టూరులో కవి సమ్మేళనంలో ప్రసంగిస్తున్న తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు

రెండు బైకులు ఢీ, వ్యక్తికి తీవ్రగాయాలు

జే.పంగులూరు: ఎదురు ఎదురుగా వస్తున్న రెండు మోటార్ సైకిళ్లు ఢీకొన్న ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఈఘటన మండల పరిధిలోని పంగులూరు సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని చందలూరు గ్రామానికి చెందిన బి చంద్రగిరి, ఆయన పెద్దనాన్న ఆనందయ్యలు మోటార్ సైకిల్ పై పొగనారు మూట వేసుకొని పంగులూరు నుంచి చందలూరు వైపు వెళ్తున్నారు. పంగులూరు దాటి చందలూరు వైపు మలుపు తిరిగాడు, ఎదురుగా మరో మోటారు సైకిల్ ఢీకొట్టుకోవడంతో చంద్రగిరికి తీవ్రగాయాలయ్యాయి. ఢీకొట్టిన వ్యక్తి ఆపకుండా పరారయ్యాడు. స్థానికులు వెంటనే 108 సమాచారం అందించారు. గాయపడిన వ్యక్తిని 108 వాహనం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో చేర్పినట్టు 108 ఈఎంటీ రాజు తెలిపారు.

నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి

అద్దంకి రూరల్: జగనన్న కాలనీలో అప్షన్-3లో గృహ నిర్మాణాలు చేపట్టిన కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణాలు చేపట్టాలని హౌసింగ్ డీఈ దాశరథి శర్మ అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ గృహ నిర్మాణాల్లో నాణ్యత లేకపోతే కాంట్రాక్టర్లపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హౌసింగ్ ఏఈ కిరణ్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

పాఠశాలలో ఎన్‌సీసీ దినోత్సవం

మార్టూరు: మండలంలోని వలపర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 75వ ఎన్‌సీసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్లకు ఎన్‌సీసీ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రూబెన్, పీఈటీ రవి దేవరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచారామాలకు బస్సు

అద్దంకి: చెట్లునాటి పచ్చదనాన్ని పెంచాల స్థానిక డిపో మేనేజర్ మోహనరావు అన్నారు. డిపోలో ఆయన శుక్రవారం 30 అరటి మొక్కలతోపాటు వివిధ రకాల పూల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ సిబ్బంది పాలు పంచుకున్నారు. కార్తీక మాస సందర్భంగా పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ చెప్పారు. ఈబస్సులు ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు బయలుదేరి కార్తీక సోమవారం నాడు పంచారామాలు దర్శింపజేసుకుని మంగళవారం ఉదయం ఆరు గంటలకు తిరిగి అద్దంకి చేరుకుంటాయని చెప్పారు. అవకాశాన్ని పంచారామాలను దర్శించుకోదలచిన ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు డిపో మేనేజర్ 99592 25708 నంబరును సంప్రదించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

అద్దంకి రూరల్: లారీని కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈఘటన అద్దంకి పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు అద్దంకి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి, శంకర్‌లు అద్దంకిలో ఓప్రైవేటు పాఠశాల నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం కారులో ఒంగోలు వెళ్లి తిరిగి అద్దంకికి వస్తుండగా స్థానిక మధురానగర్ కాలనీలో లోడ్ చేసుకున్న లారీ రోడ్డు మీదకు రావటంలో వెనుకవస్తున్న కారు లారీ వెనుక భాగాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రగాయాలైన మధుసూదన్‌రెడ్డి, శంకర్‌లకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

కులగణనపై అవగాహన

ఇంకొల్లు (చినగంజాం): మండలంలోని ఇంకొల్లు గ్రామంలో కులగణనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో రాజ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్‌లకు కులగణన నమోదుకు సంబంధించి వివరాలను తెలిపారు. కులగణనకు సంబంధించి నవంబరు 27 నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. నమోదులో తప్పులు దొర్లకుండా చూడాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్‌లు పాల్గొన్నారు.